లింగాపూర్‌లో విరాళం అందజేస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల విరాళం

కడెం, మార్చి 9: మండలంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధి కోసం అ గ్రామానికి చెందిన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎల్ఈడబ్ల్యూఏ) ఆధ్వర్యంలో శనివారం ఆలయ అభివృద్ధి కమిటీకి ఉద్యోగులు రూ. 15 వేలు విరాళంగా అందజేశారు. గ్రామ ఎంప్లాయిస్ అసోసియేషన్‌గా ఏర్పాటైన స్థానిక ఉద్యోగులు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ నిధుల ద్వారా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని వారు కమిటీకి సూచించారు. లింగాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎల్ఈడబ్ల్యూఏ) గౌరవాధ్యక్షుడు దానవేణి మల్లేశ్, అధ్యక్షుడు బొమ్మిడి మహేశ్వర్, సభ్యులు కుర్ర డజ్జా యాదవ్, ఉప్పులూటి గంగారాం, తుమ్మ నరేశ్, కుర్ర గంగాధర్, మాదాసు రాకేశ్, తుమ్మ నవీన్, ఉప్పులూటి నరేశ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బొదాసు చిన్న రాజన్న, స్వామి, లక్ష్మణ్, రాజేందర్, తదితరులున్నారు.

ఘనంగా పల్లకీ ఊరేగింపు

నిర్మల్ అర్బన్, మార్చి 9: నిర్మల్ పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం(దేవరకోట)లో శనివారం కమిటీ ఆధ్వర్యంలో పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు అయ్యన్నగారి శ్రీనివాస్, రాజేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

■ టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లచ్చిరాం

మాట్లాడుతున్న తుమ్మ లచ్చిరాం

నిర్మల్ అర్బన్, మార్చి 9: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) కృషి చేస్తున్నదని రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం, రాష్ట్ర సహాధ్యక్షుడు మురళీమనోహర్ రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలోని విశ్రాంతి భవనంలో జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఉపాధ్యాయ రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవికాంత్, సంఘ సభ్యులు తదితరులున్నారు.

దిలావర్‌పూర్: కదిలి పాపహరేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు

శైవక్షేత్రాల్లో ఆధ్యాత్మిక శోభ

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా శనివారం కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. దిలావర్‌పూర్ మండలంలోని కదిలి కదిలి పాపహరేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానం చేశారు. కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, దిలావర్‌పూర్‌లో ఏక్‌నాథ్ ఆలయం, లోలంలోని సిద్దుల గుడిలో భక్తులు తరలివచ్చి, పూజలు చేశారు. శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆల యంలో శనివారం నిజామాబాద్ మేయర్ దండు నీతూ కిరణ్ స్వామి వారిని దర్శించుకున్నారు. కడెం మండలం లోని ఆలయాల్లోనూ భక్తులు పెద్ద సంఖ్యలోతరలివచ్చి పూజలు చేశారు. భైంసా పట్టణంలోని ఆలయాలో పూజలు నిర్వ హించి అన్నదానం చేశారు. కిసాన్ గల్లి మహాదేవ్ మందిరం, చెరువుకట్ట శివాలయంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యే క పూజలు చేశారు. ముథోల్‌లోని పశుపతినాథ్ శివాలయం లో జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ వారం రోజులుగా నిర్వహిస్తున్న సప్తాహ శనివారంతో ముగిసింది. నిర్మల్ పట్టణంతో పాటు పెంబి,సోన్, తానూర్, కుంటాల , లక్ష్మణచాంద, నర్సాపూర్(జీ) మండలాల్లోని శైవ క్షేత్రాలన్నింటిలో ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. బంగల్‌పేట్ కాలనీలోని రాజ శ్యామ ల పీఠంలో మహాదేవ్ సం స్థాన్ నిర్వహణలో శివరాజ యోగి కృష్ణ స్వామి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం, మహా మృత్యుంజయ కోటి పారాయణాన్ని ఘనంగా నిర్వహించారు. చింతకుంట వాడలోని కాలభైరవ ఆలయంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ ప్రత్యేక పూజలు చేశారు.కుంటాల మండలంలోని సూర్యాపూర్ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో కుస్తీ పోటీలను తిలకించారు. పెద్ద సంఖ్యలో మల్లయోధులు పోటీల్లో పాల్గొన్నారు. మండలంలోని ఓలాలో ఆదివారం కుస్తీ పోటీలు నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశారు. దస్తురాబాద్ మండలం లోని గొడి సేర్యాల శ్రీరాజ రాజేశ్వరా స్వామి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

–నమస్తే నెట్‌వర్క్, మార్చి 9

కుంటాల: కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

కడెం: హోమంలో పాల్గొన్న భక్తులు

నిర్మల్ అర్బన్: పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

కుంటాల: మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

- నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో భక్తుల సందడి
- కదిలిలో కనుల పండువగా శివపార్వతుల కల్యాణం
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- ఆయా చోట్ల ప్రత్యేక పూజలు, అన్నదానాలు

లక్ష్మణచాంద: బాబాపూర్ రాజరాజేశ్వరస్వామి ఆలయం ఎదుట భక్తులు

దస్తురాబాద్: అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న భక్తులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

కోర్టు కేసులు

★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777.
NT-311861-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సాగు పట్టాలివ్వాలి

■ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్

మాట్లాడుతున్న నాయకులు

కుభీర్, మార్చి 9: ఫారెస్టు భూమిని గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న వారికి పట్టా పాసు పుస్తకాలు అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మౌలానానగర్ అటవీ ప్రాంతంలో శనివారం స్వాధీనం చేసుకున్న భూములను ఆసంఘం నాయకులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీశాఖ అధికారులు శేక్ మునీర్, శేక్ అలీమ్ 40 ఏళ్లగా సాగు చేసుకుంటున్న మూడున్నర ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేయడం దారుణమని దీన్ని ఖండిస్తున్నామని అన్నారు. వసూళ్లకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి ఆ శాఖ నిర్వాకాన్ని కప్పి పుచ్చుకునేందుకు గాను భూములను స్వాధీనం చేసుకోవడం విడ్డూరమని అన్నారు. వెంటనే న్యాయ విచారణ జరిపించి అవినీతి అధికారులపై చర్యలు చేపట్టాని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, కార్యదర్శి తిమ్మాపురం ముత్తన్న, మునేసుల శైలేందర్ తదితరులున్నారు.

చెక్కుల పంపిణీ

చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

బాసర, మార్చి 9: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ పంపిణి చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

పాదచారుల దారి.. పార్కింగ్‌గా మారి..

నిర్మల్ క్లబ్ వద్ద రేలింగ్ పుట్‌పాత్ పై నిలిపిన వాహనాలు

నిర్మల్ పట్టణంలో రూ.కోట్లు వెచ్చించి పాదచారుల కోసం నిర్మించిన పుట్‌పాత్ కాస్త వాహనదారులకు పార్కింగ్ ఏరియాగా మారింది. పట్టణంలోని శివాజీచౌక్ నుంచి బస్టాండ్ వరకు ఉన్న ప్రధాన మార్గాన్ని ఆనుకొని నిర్మించిన పుట్‌పాత్‌పై వ్యాపార దుకాణాల వారు రేలింగ్‌కు లోపలి భాగంలో వాహనాలు, దుకాణాల సామగ్రి పెట్టి ఉంచడంతో పాదచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం మున్సిపల్ అధికారులతో పాటు పోలీసులు ఇదంతా గమనిస్తున్నా, పట్టనట్లు వ్యవహరిస్తుండడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల శాశ్వత రేకుల షెడ్ దుకాణాలు రేలింగ్‌పైనే నిర్మించి వ్యాపారం చేసుకోవడంతో నడవడమే కష్టంగా మారిందని పట్టణ వాసులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పుట్‌పాత్‌ను క్లియర్ చేయాలని కోరుతున్నారు.

–నిర్మల్ టౌన్, మార్చి 9

బజాజ్ షోరూం వద్ద పార్కింగ్ చేసిన వాహనాలు

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కుభీర్, మార్చి 9: కుభీర్ తహసీల్ కార్యాలయంలో ఆదివారం ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆదివారం ఉదయం 11గంటలకు పంపిణీ చేయనున్నారని తహసీల్దార్ ముంజం సోము ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 135 మంది లబ్ధిదారులకు రూ.1 కోటీ 35 లక్షల చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు సకాలంలో తరలిరావాలని ఆయన కోరారు.

తానూర్, మార్చి 9: మండల కేంద్రానికి ఆదివారం ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ వస్తున్నట్లు తహసీల్దార్ లింగమూర్తి ఒక ప్రకటలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 11 గంటలకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 106 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డికి సన్మానం

కడెం, మార్చి 9: కడెం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ సాగర్‌రెడ్డిని మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. చిన్న బెల్లాల్, ధర్మాజిపేట గ్రామాలకు చెందిన పలువురు నాయకులు వేర్వేరుగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సౌదాని వెంకటరమణ యాదవ్, నాయకులు వెల్పుల మహేశ్, గిరివేణి మహేశ్, సంగా వెంకటేశ్, శేఖర్, సృజన్, రాజేశ్వర్ గౌడ్, గురిజాల శేఖర్, స్థానిక నాయకులు, తదితరులున్నారు.

బాధ్యతల స్వీకరణ

కుభీర్, మార్చి 9: కుభీర్ ఎస్ఐగా పీ రవీందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ సందీప్ మామడకు బదిలీ కాగా, అక్కడ పని చేస్తున్న రవీందర్ ఇక్కడికి వచ్చారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

నిర్మల్ అర్బన్, మార్చి 9: నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1997–2000 బ్యాచ్ డిగ్రీ పూర్తి చేసిన వారి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. స్థానిక మయూరి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించే ఈ సమ్మేళనానికి ఆ బ్యాచ్ విద్యార్థులు హాజరవ్వాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కుభీర్, మార్చి 9: మండల కేంద్రంతో పాటు మండలంలోని సోనారి 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఏ ఈ అజీమొద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు ఫీడర్లలో తలెత్తిన సాంకేతిక కారణాల వల్ల మరమ్మత్తుల కోసం ఈ అంతరాయం కలగనుందని వినియోగదారులు గమనించాలని కోరారు.

యువకుడి దారుణహత్య

సోహెల్

భైంసా, మార్చి 9: పట్టణంలోని నర్సింహానగర్ ప్రాంతంలో సయ్యద్ సోహెల్ (26)ను ఓ యువకుడు స్క్రూడ్రైవర్‌తో పొడిచి చంపేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. భైంసా పట్టణం లో ని ఓవైసీ నగర్‌కు చెందిన సోహెల్ స్థానికంగా పాన్‌షాపు నడుపుకుంటూ జీవిస్తున్నాడు. శనివారం సాయంత్రం ఇంటి నుంచి ఒంటరిగా నడుచుకుంటూ వస్తుండగా, అదే వర్గానికి చెందిన ఓ యువకుడు అడ్డగించి స్క్రూడ్రైవర్‌తో కడుపులో దారుణంగా పొడిచాడు. తీవ్ర గాయాలు కాగా స్థానికులు పట్టణంలోని ఏరియా దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు యువకుడి పరిస్థితి విషమంగా ఉండడంతో అంబులెన్స్‌లో నిజామాబాద్ తరలిస్తుండగా.. మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ మేరకు ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, పట్టణ సీఐ రాజారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

డాక్టర్ వేణుగోపాలకృష్ణకు ఘన సన్మానం

ఆర్ఎంవోను సన్మానిస్తున్న పోలీస్ సిబ్బంది

లక్ష్మణచాంద, మార్చి 9: నిర్మల్ ప్రభుత్వ దవాఖాన ఆర్ఎంవో డాక్టర్ వేణుగోపాల కృష్ణను శనివారం బాబాపూర్ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆయన జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ వైద్యాధికారిగా అవార్డులు అందుకున్నారు. పేద ప్రజలకు సేవలందించడంతోపాటు, పోలీస్ శాఖకు అత్యుత్తమ సేవలను అందించారు. ఈ సందర్భంగా ఆర్ఎంవోగా ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది ఆయనను పూలమా ల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు హర్ష, రవితేజ, ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్ఐలు గంగాధర్, నారాయణ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సత్యనారాయణ గౌడ్

బాధిత కుటుంబాలకు పరామర్శ

సోన్, మార్చి 9: నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కౌన్సిలర్ దర్శనం నర్సవ్వ, సాయన్న కుటుంబసభ్యులను శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వీ సత్యనారాయణగౌడ్ పరామర్శించారు. సాయన్న తల్లి భోజవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న సత్యనారాయణగౌడ్ వారి ఇంటికెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించి సానుభూతిని వ్యక్తం చేశారు. దిలావర్‌పూర్ మాజీ జడ్పీటీసీ సభ్యులు ఫణిందర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు రమణాగౌడ్, దినేష్, జీ రాజన్న, పోశెట్టి, తదితరులున్నారు.

13న ఉట్నూర్‌లో ఉద్యోగ మేళా

ఉట్నూర్, మార్చి 9: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ నెల 13వ తేదీన ఉట్నూర్ యూత్ ట్రైనింగ్ సెంటర్(వైటీసీ)లో ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున 18 నుంచి 35 సంవత్సరాల యువత తమ బయోడేటా, విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు. ఈ మేళాలో హైదరాబాద్‌కు చెందిన 15 ప్రముఖ కంపెనీలు వస్తున్నాయని తెలిపారు.